

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 314 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 02-04-2025 |
|---|---|---|---|---|---|




# ప్రజలే ముందు... ఆ తర్వాతే ఏదైనా..

ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో

క్షేత్రస్థాయిలో పని చేస్తున్నాం

- లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు
- రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పా..
- పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం..
- దివ్యాంగులకు రూ.6వేల పింఛన్లు ఇస్తున్నాం..
- కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం
- కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది
- పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది
- అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం
- రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం
- రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది..రాష్ట్రానికి పోలవరం జీవనాడి
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.11వేలకోట్లు కేంద్రం ఇచ్చింది
- స్టీల్ ప్లాంట్ కూడా గాడిన పడింది..విశాఖకు రైల్వే జోన్ వచ్చింది
- ఈనెలలో మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించి జూన్‌లోపు ఉద్యోగాలు ఇస్తాం
- రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం : సీఎం చంద్రబాబు

..2వ పేజీలో



**చినగంజాం:** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పని చేస్తున్నట్లు చెప్పారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్ల పాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పానని, ఆ మాట ప్రకారం ముందుకువెళుతున్నామన్నారు. "పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక



## ఏప్రిల్ నెల పాఠశాలల సెలవులు జాబితా..

వేసవి సెలవుల కోసం విద్యార్థులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఒక్కపూట బడులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలలో వేసవి సెలవులు ఉండనున్నాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. వేసవి సెలవుల్లో భాగంగా ఈసారి 45 రోజులకు పైగా పాఠశాలలకు..

ఏప్రిల్ నెల ప్రారంభమైంది. ఈనెలలో సాధారణ సెలవులతో పాటు వేసవి సెలవులు కూడా రానున్నాయి. ఏప్రిల్ 23తో పాఠశాల చివరి రోజు కానుంది. ఆ తర్వాత నుంచి వేసవి సెలవులు రానున్నాయి. అయితే సెలవులు అంటే విద్యార్థులు ఎగిరి గంతులేస్తారు. అయితే వేసవి సెలవులకంటే ముందు ఏప్రిల్ నెలలో పాఠశాలలకు సాధారణ సెలవులు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ నెలలో పండుగలు, ప్రత్యేక దినాల సందర్భంగా విద్యార్థులకు సెలవులు రానున్నాయి. ఏప్రిల్ నెలలో విద్యాసంస్థలకు ఎన్ని రోజులు సెలవులు ఉన్నాయో చూద్దాం.. మార్చి 31న -రంజాన్ పండుగ ఉంది. ఈ నేపథ్యంలో మరుసటి రోజు అంటే ఏప్రిల్ 1వ తేదీ కూడా పండుగ సెలవులు ఉంటుంది. దీంతో రంజాన్‌కు రెండు రోజులు సెలవులు. ఏప్రిల్ 6న ఆదివారం - ఈరోజు శ్రీరామనవమి. ఆలయాల్లో రాముల వారి పెళ్లి వైభవంగా జరుపుతారు. ఆ రోజున అన్ని విద్యాసంస్థలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 10న గురువారం - మహావీర్ జయంతి.

..2వ పేజీలో



## భారత్- చైనా సంబంధాలకు 75 ఏళ్లు..

జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు- డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలి
- పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్..
- రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయి...
- గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయి

2వ

**బీజింగ్:** భారత్- చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు- డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం విశేషం. పొరుగు దేశాలు

## మే నెల నుంచి... స్మార్ట్ రేషన్‌కార్డులు

- మే నెల నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తాం
- కొత్త రేషన్‌కార్డుల్లో క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయి
- కుటుంబసభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఇస్తాం
- ఈ-కేవైసీ పూర్తయితే ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుంది
- మంగళవారం నుంచే దీపం-2 రెండోవిడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైంది
- రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది
- నచ్చిన మిల్లుకు తీసుకెళ్లి రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చు
- వాట్సప్ ద్వారా కూడా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడి
- రైతులకు గన్నీ బ్యాగ్స్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి:** మే నెల నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయని వెల్లడించారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఇస్తామన్నారు. ఈ-కేవైసీ పూర్తయితే ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని చెప్పారు. మంగళవారం నుంచే దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందన్నారు. రైతుల

..2వ పేజీలో



## ఏప్రిల్ నెలాఖరు నాటికి భాజపాకు... కొత్త సారథి?

కొత్త సారథి ఎన్నికపై భాజపా ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

- భాజపా నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ ముమ్మర కసరత్తు
- పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలుపెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది
- ఇప్పటికే 13 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసి
- అధ్యక్షుల పేర్లను ఖరారు చేసిన భాజపా అధిష్ఠానం..
- మిగతా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా
- పార్టీ చీఫ్‌ల ఎన్నికను పూర్తి చేసేందుకు కృషిచేస్తోంది
- భాజపా సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి
- భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే..
- 50శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి
- బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి



..2వ పేజీలో

**దిల్లీ:** భాజపా నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో ఎన్నిక ఆలస్యం కావడంతో.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు సమాచారం. వచ్చే వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షుల పేర్లను ప్రకటించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 19రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించాక పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలుపెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే 13 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసి అధ్యక్షుల పేర్లను ఖరారు చేసిన భాజపా అధిష్ఠానం.. మిగతా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా పార్టీ చీఫ్‌ల ఎన్నికను పూర్తి చేసేందుకు కృషిచేస్తోంది. భాజపా సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన

పల్లె సాక్షి

బుధవారం 02 ఏప్రిల్, 2025

# ప్రజలే ముందు.. ఆ తర్వాతే ఏదైనా..

(మొదటిపేజి తరువాయి)

నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రానికి పోలవరం జీవనాడి. 2027 నాటికి ఆ ప్రాజెక్టును పూర్తిచేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. గత పాలకులు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దివాళా తీయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.11వేలకోట్లు కేంద్రం ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ కూడా గాడిన పడింది. విశాఖకు రైల్వే జోన్ వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం. ఈనెలలో మెగా డీఎస్సీ ప్రక్రియ ప్రారంభించి జూన్‌లోపు ఉద్యోగాలు ఇస్తాం" అని చంద్రబాబు అన్నారు.

### ఏప్రిల్ నెలాఖరు నాటికి భాజపాకు

## కొత్త సారథి?

**(మొదటిపేజి తరువాయి)** కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే.. 50శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికిముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే, ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్న ప్పటికీ హరియాణా, జార్ఖండ్, మహారాష్ట్ర, దిల్లీ వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం చోటుచేసుకుంది. మరోవైపు, భాజపా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం అంత సులభమేమీకాదు. అనేక సామాజిక, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సి ఉండటంతో కమలనాథులు.. ఈ కీలక పదవికి సరైన వ్యక్తిని ఎంపిక చేసే దిశగా ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

## భారత్– చైనా సంబంధాలకు 75 ఏళ్లు..

**(మొదటిపేజి తరువాయి)** శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్– చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## మే నెల నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు

**(మొదటిపేజి తరువాయి)** నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. నచ్చిన మిల్లుకు తీసుకెళ్లి రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చని చెప్పారు. వాట్సప్ ద్వారా కూడా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. వాట్సప్ ద్వారా 16వేల మంది రైతులు ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగ్స్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

### యాంటీబయాటిక్స్ నుండి డయాబెటిస్ మాత్రల వరకు..

## 900 కంటే ఎక్కువ మందుల ధరలు పెంపు!

ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వు 2013లోని పేరా 16(2) ప్రకారం.. కంపెనీలు WPI ఆధారంగా తమ మందుల ధరలను పెంచుకోవచ్చని, ప్రభుత్వం నుండి ముందస్తు



అనుమతి పొందాల్సిన అవసరం లేదని NPPA తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. అటువంటి పరిస్థితిలో ఏప్రిల్ 1 నుండి మందుల.. ఇన్ఫెక్షన్, డయాబెటిస్, గుండె జబ్బులు లేదా నొప్పికి మందులు తీసుకుంటుంటే ఇప్పుడు వాటిని కొనడానికి గతంలో కంటే ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1 నుండి 900 కంటే ఎక్కువ ముఖ్యమైన మందులు ఖరీదైనవిగా మారాయి. ఈ మందుల ధరలు 1.74% పెరిగాయి. ఔషధాల ధరలను ప్రభుత్వ జాతీయ ఔషధ ధరల అథారిటీ నిర్ణయిస్తుంది. గత సంవత్సరం టోకు ధరల సూచిక ప్రకారం.. ప్రతి సంవత్సరం ధరలు మారుతూ ఉంటాయి. ఈ మందులన్నీ జాతీయ ముఖ్యమైన ఔషధాల జాబితాలో భాగం. ఇందులో అనస్థీషియా, అలెర్జీలు, నాడీ సంబంధిత రుగ్మతలు, గుండె జబ్బులు, చెవి–ముక్కు–గొంతు వంటి రోజువారీ మందులకు ఉపయోగించే పారాసెటమాల్, అజిత్రోమైసిన్, రక్తహీనత, విటమిన్లు ఉన్నాయి.

### బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభపై

## కేసీఆర్ ఫోకస్

**వరంగల్‌లో జరిగే గులాబీ పార్టీ సిల్వర్‌జూబ్లీ సభపై కేసీఆర్ స్పెషల్ ఫోకస్ పెట్టారా?.. కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు రెడీ అవుతున్నారా?.. వరంగల్ సభపై ఆ జిల్లా నేతలకు కీలక ఆదేశాలు ఇచ్చారా?.. అసలు.. వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభపై కేసీఆర్ ఆలోచన ఏంటి?...**



బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారన్నారు ఆ పార్టీ అధినేత కేసీఆర్. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఎర్రవెల్లి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేసీఆర్.. ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రేపు ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభ స్థలానికి భూమిపూజ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన వింతగా ఉందని కామెంట్స్ చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలన్నారు కేసీఆర్. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు.. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఇక.. సిల్వర్‌జూబ్లీ మహాసభ నిర్వహణ బాధ్యతలను అప్పగించినందుకు కేసీఆర్‌కు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు ధన్యవాదాలు చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్‌కు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు ఓరుగల్లు బీఆర్ఎస్ నేతలు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి..

### రెండ్రోజులు ఎర్రబ్యాడ్జీలతో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

**విజయవాడ:** సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఏపీ వ్యాప్తంగా అన్ని బస్ డిపోల్లో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు రెండు రోజులు ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలియజేయనున్నారు. ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయనున్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సస్పెన్షన్లు, తొలగింపులు లేకుండా 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ మేరకు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు ఎంఎంయూఏ నేతలు వినతి పత్రం అందించారు. "మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి. నాన్ ఆపరేషనల్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయాలి. నైట్ అవుట్ అలవెన్సును రూ. 150 నుంచి రూ. 400 వరకు పెంచాలి" అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఎంయూఏ నేతలు కోరారు.

## ఏప్రిల్ నెల పాఠశాలల సెలవులు జాబితా..

**(మొదటిపేజి తరువాయి)** ఈ సందర్భంగా పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 13న ఆదివారం – ఈరోజు 'బైశాఖీ' నిర్వహిస్తారు. అయితే ఆదివారం కాబట్టి అన్ని స్కూళ్లు, కాలేజీలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 14న సోమవారం – డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలకు సెలవు ఉంటుంది. ఏప్రిల్ 18న శుక్రవారం – 'గుడ్ ఫ్రైడే' ఇది ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ఈరోజు కూడా అన్ని పాఠశాలలు, కాలేజీలకు సెలవు ఉంటుంది. అంతేకాదు బ్యాంకులు సైతం మూసి ఉంటాయి. నెలలో అనేక రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రానున్నాయి. అయితే కొన్ని ప్రత్యేక రోజులు, పండుగలు రోజుల్లో మాత్రం ఆయా ప్రాంతాలను బట్టి సెలవులు ఉంటాయని గుర్తించుకోండి. ఇది ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా అమలు చేస్తారు.



**ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు :** ఇదిలా ఉండగా.. వేసవి సెలవుల కోసం విద్యార్థులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఒక్కపూట బడులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలలో వేసవి సెలవులు ఉండనున్నాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. వేసవి సెలవుల్లో భాగంగా ఈసారి 45 రోజులకు పైగా పాఠశాలలకు సెలవులు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 24 నుంచి సెలవులు ప్రకటించి.. తిరిగి జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ సెలవులపై ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

### కంచ గచ్చిబౌలి భూముల విషయంలో

## జోక్యం చేసుకోండి

**- కేంద్ర అటవీ శాఖ మంత్రికి తెలంగాణ బీజేపీ విజ్ఞప్తి**

**రంగారెడ్డి జిల్లాలోని కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములపై రాజకీయంగా దుమారం రేగుతోంది. భూముల వేలాన్ని ఉపసహంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది బీజేపీ. దీనిపై ఢిల్లీ స్థాయిలో పోరాటం చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ నేతల బృందం.. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి లేఖను అందజేసింది. తాజాగా తెలంగాణ బీజేపీ నేతలు.. కేంద్ర పర్యావరణం, అడవుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిశారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరిట లేఖను అందజేశారు.**

కంచ గచ్చిబౌలి గ్రామంలో ప్రభుత్వం వేలం వేయదలిచిన భూమిలో.. దట్టమైన చెట్లు, గడ్డి భూములు, వృక్ష సంపద, సరస్సులతో కూడిన అడవి ఉందని బీజేపీ ఎంపీలు కేంద్ర అటవీ శాఖ మంత్రికి అందజేసిన లేఖలో పేర్కొన్నారు. దీనికి తోడు అడవిలో 'పుట్ట గొడుగుల శిలలుగా' పేరొందిన ప్రత్యేకమైన రాతి నిర్మాణాలు ఉన్నాయని ప్రస్తావించారు. దాదాపు 237 జాతుల పక్షులు, నెమళ్ళు, మచ్చల జింకలు,



నక్షత్ర తాబేళ్లు, ఇండియన్ రాక్ పైథాన్ వంటి వాటికి ఈ అటవీ ప్రాంతం ఒక ముఖ్యమైన పర్యావరణ ఆవాసం అని లేఖలో రాసుకొచ్చారు. అడవి లక్షణాలను కలిగి ఉన్న అన్ని ప్రాంతాలు.. "డీమ్డ్ ఫారెస్ట్" జాబితాలోకే వస్తాయని.. 12.12.1996 న గౌరవనీయ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో ఉందని లేఖలో ప్రస్తావించారు. ప్రస్తుతం వివాదంలో ఉన్న భూమి రెవెన్యూ లేదా అటవీ రికార్డులలో అధికారికంగా అడవిగా వర్గీకరించబడనప్పటికీ.. దాని లక్షణాలు, పర్యావరణ విలువ ఆధారంగా అటవీ ప్రాంతంగా బేరీజు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గౌరవనీయ సుప్రీంకోర్టు నిర్దేశించిన చట్టం ప్రకారం, కాంచా గచ్చిబౌలి గ్రామంలో ఉన్న 400 ఎకరాల భూమి డీమ్డ్ ఫారెస్ట్‌గా అర్హత పొందిందని లేఖలో పొందుపరిచారు. అందువల్ల ఆ భూమి అటవీ సంరక్షణ చట్టం 1980 కింద రక్షిత పరిధిలోకి వస్తుందని ఎంపీలు కేంద్రం అటవీ శాఖ మంత్రికి ఇచ్చిన లేఖలో ప్రధానంగా హైలెట్ చేశారు. అయితే, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (%ు+××జ%) అక్కడ లే అవుట్ వేసి.. వృక్షసంపదను చట్టవిరుద్ధంగా తొలగించడం ప్రారంభించిందని ఫిర్యాదు చేశారు. దీనిపై రాష్ట్రం%ఔ% కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పొందలేదని లేఖలో పేర్కొన్నారు. అడవిని తొలగించి లేఅవుట్ అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించే ముందు పర్యావరణానికి ఎంతో మేర హాని జరుగుతుందని కూడా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేయలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని అటవీ సంపదను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను.. బీజేపీ ఎంపీల బృందం అభ్యర్థించింది.

### తెలంగాణ కేబినెట్ విస్తరణ అంశంలో

## కీలక పరిణామం..

**మల్లికార్జున ఖర్గే, వేణుగోపాల్‌కు జానారెడ్డి లేఖ**

**త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖ రాశారు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.**



త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖ రాశారు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గర పడిందనే సమయంలో జానారెడ్డి వంటి సీనియర్ నేత లేఖ రాయడం కీలక పరిణామమనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది.

### సరకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వేకి

## రికార్డు స్థాయి ఆదాయం

**హైదరాబాద్:** సరకు రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వే (ద.మ.రైల్వే) 2024–25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని గడించింది. సరకు రవాణా విభాగంలో 144.140 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరకు రవాణాను సాధించి రూ.13,825 కోట్ల ఆదాయం ఆర్జించింది. జోన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే అత్యుత్తమ రికార్డు అని ద.మ.రైల్వే వెల్లడించింది. 2023–24లో సమకూరిన ఆదాయంతో పోల్చితే ఇది 2 శాతం ఎక్కువని పేర్కొంది. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ, సమష్టి కృషి, అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించినట్లు ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ పేర్కొన్నారు.

## అరవ జయపాల్‌కు
# ఉగాది విశిష్ట పురస్కారం


**తిరుపతి, ఏప్రిల్ 1(పల్లెసాక్షి ప్రతినిధి):** విద్య, సాహిత్యం, జర్నలిజం, సమాజసేవా రంగాల్లో మూడు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్న కవి, ప్రజా కళావేదిక చైర్మన్ అరవ జయపాల్ కు ఉగాది విశిష్ట పురస్కారం లభించింది.



విశ్వావసు నామ ఉగాది వేడుకల సందర్భంగా ఆదివారం "వే ఫౌండేషన్" ఆధ్వర్యంలో దుశ్శలువా కప్పి జ్ఞాపిక అందించారు. పూలమాల వేసి ప్రశంసాపత్రం ఇచ్చి ఘనంగా సత్కరించారు. తిరుపతి లోని యూత్ హాస్టల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో వే ఫౌండేషన్ ప్రతినిధులు, పలువురు కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు. ఉగాది విశిష్ట పురస్కారం అందుకున్న అరవ జయపాల్ ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. తన సేవలను గుర్తించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో కార్యక్రమాలు నిర్వహిస్తానని జయపాల్ తెలిపారు.

## పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి...
# నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం

**కుప్పం, పల్లెసాక్షి, ఏప్రిల్ 1,** రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ధ్యేయంఅని కుప్పం తెలుగుదేశం పార్టీ మున్సిపల్



అధ్యక్షులు రాజ్ కుమార్ అన్నా రు. మంగళ వారం కుప్పం మునిసిపల్ పరిధిలో గల రెండవ వార్డు నారయణ పురం లో పేదల సేవ కార్యక్రమం లో భాగంగా ఆయన పేదల కు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీ పురం టీడీపీ నాయకులు రవి, నారయణ పురం టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, పి.చంద్రయ్య గారికి
# ఘనంగా సన్మానం

### ఏఎస్ఐ సేవలు పోలీసు యంత్రాంగం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది
### జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పీ.ఎస్

**అన్నమయ్య జిల్లా , రాయచోటి, ఏప్రిల్ : 1 ( పల్లెసాక్షి : జిల్లా ప్రతినిధి )** అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ



పొందిన మదనపల్లి 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ, 2084 పి.చంద్రయ్య గారికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, పి.చంద్రయ్య గారికి, శాలువ, పులమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ఏఎస్ఐ చంద్రయ్య పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 38 సంవత్సరాలకు...

## చెరువుల సుందరీకరణ పనులను
# వేగవంతం చేయాలి

### : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఏప్రిల్ 1 (పల్లెసాక్షి ప్రతినిధి):** మునిసిపాలిటీల పరిధిలోని చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి చెరువుల సుందరీకరణ పనులు పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధి లోని చెరువుల ఆక్రమణ, సప్లై చానల్స్ పురోగతి పక్కగా సరిచూసుకొని సుందరీకరణ అభివృద్ధి పనులను ప్రణాలిక బద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు సరదాగ కాసేపు గడిపేందుకు చెరువు దగ్గర కి వస్తారని వారికి ఆహ్లాదపరిచేలా అవసరమైన వసతులు , చెరువులు వద్ద కట్ట విస్తరణ గ్రీనరీ, లైటింగ్, బెంచీలు పూల మొక్కలు ఏర్పాటు చేసి పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ట్యాంకుల వద్ద సప్లై చానల్స్ కూడా పునరుద్ధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కాళహస్తి రివెన్యూ అధికారులు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, ఎస్ ఈ శారద, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఏ డి సర్వేయర్ అరుణ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, తుడ ఎస్ ఈ కృష్ణారెడ్డి, తాసిల్దారులు భాగ్యలక్ష్మి, రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్వామి బ్రహ్మోత్సవాలను....
# అంగరంగ వైభవంగా నిర్వహించాలి : గిద్దలూరు ఎమ్మెల్యే

**గిద్దలూరు పల్లెసాక్షి న్యూస్ ప్రతినిధి 02 ఏప్రిల్ 2025** ప్రకాశం జిల్లా రాచర్ల మండలం నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగ నాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ నెల 12 వ తేది నుండి 14 వ తేది వరకు జరగనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అటవీశాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, ఆలయ ఈవో, వైద్యాధికారులు, మండల అధికారులు మరియు తెలుగుదేశం నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు త్రాగునీరు, మజ్జిగ అందచేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, అటవీ శాఖ నుండి భక్తులకు ఎటు వంటి ఆటంకములు లేకుండా చూడాలన్నారు. స్వామి వారి కళ్యాణం, తెప్పోత్సవం కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, అంబులెన్సును అందుబాటులో ఉంచాలన్నారు. అధికార యంత్రాంగం, నాయకులు, సమన్వయంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.

# పెన్షన్ల పంపిణీ ఒక వరం

### జిల్లా టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి

**గూడూరు,ఏప్రిల్01(పల్లెసాక్షి ప్రతినిధి)** రాష్ట్రంలో పారదర్శకంగా పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ అవ్వ తాతలకు ఒక వరం లాంటిదని జిల్లా



టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరులో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల్లో భాగంగా గత ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ 3000 నుంచి 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తేదీన తప్పకుండా అందించడం కూటమి ప్రభుత్వం పాలనలో నే జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి నాయకత్వన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు ఎరమాపు హేమంత్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు కరుణాకర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ వేడుకలను....
# జయప్రదం చేయాలి

### ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య

**గూడూరు,ఏప్రిల్01(పల్లెసాక్షి ప్రతినిధి)** గూడూరు పట్టణ సమీపంలో ఉన్న ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న సిల్వర్ జూబ్లీ వేడుకలను కళాశాల పూర్వ




విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆదరణతో గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ సందర్భంగా మూడు నాలుగు తేదీలలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య తెలిపారు. అదేవిధంగా మూడో తేదీ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు కుంబాభిషేకం జరుగుతుందని నాలుగో తేదీ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు సినీ తారలు కళాశాలలో చదువుకునే తన ప్రాంతాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వపు విద్యార్థులు పాల్గొంటున్నారని విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అందరు వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో వంకి అనూష,ధనుంజయ,మోహన్ ,ఏవో రామయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో ప్రకాశం జిల్లాలో గిద్దలూరు
# నగర పంచాయతీ మొదటి స్థానం

**గిద్దలూరు పల్లెసాక్షి న్యూస్ ప్రతినిధి 02 ఏప్రిల్ 2025 :** 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి ఆల్ ప్రాపర్టీస్ టాక్స్ కలెక్షన్లలో డిమాండ్ 4.67 కోట్ల రూపాయలు, వసూళ్లు 3.42 కోట్ల రూపాయలతో 73.37 శాతం వసూళ్లు జరిగి గిద్దలూరు నగర పంచాయతీ ప్రకాశం జిల్లాలో మొదటి స్థానము మరియు రాష్ట్రంలో 17వ స్థానం సాధించడమైనదని కమిషనర్ ఐ. శ్రీనివాసులు గారు తెలిపారు. గత ఏడాది కంటే 38 లక్షల రూపాయలు అధికంగా పన్ను వసూళ్లు చేయడమైనది. వడ్డీపై 50




శాతం రాయితీ ప్రకటించిన నాటి నుండి 47.27 లక్షల రూపాయలు, చివరి రోజైన మార్చి 31వ తేదీన ఒక్కరోజే 16.86 లక్షల రూపాయలు పన్ను చెల్లించిన గిద్దలూరు నగర పంచాయతీ ప్రజలకు గిద్దలూరు నగరపంచాయతీ కమీషనర్ ఐ. శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. పన్ను చెల్లింపుదారులు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా పట్టణాభివృద్ధిలో భాగస్వాములు అయ్యారని కమిషనర్ కొనియాడారు. ప్రణాళికాబద్ధంగా పన్ను వసూళ్లకు అద్భుతంగా కృషి చేసిన అడ్మిన్ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కలెక్షన్ స్పెషల్ టీమ్ లకు, ఇంటి పన్ను వసూళ్లు జరిగేలా పర్యవేక్షణ చేసిన రెవిన్యూ అధికారి బివి. రంగారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షేక్. టపా ఖాదర్ వలి, జూనియర్ అసిస్టెంట్ ఆదిరెడ్డి తదితరులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన కమిషనర్ ఐ. శ్రీనివాసులు.

## లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేసిన
# ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఏప్రిల్ 01( పల్లెసాక్షి ప్రతినిధి):** తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పల్లె వీధి, ఎల్లపురెడ్డి కాలనీలల్లో లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. నగరంలో 18,714 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 21లక్షల 47వేల రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ప్రతి నెలా ఒకటవ తేదీ ప్రభుత్వం ఇస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ లను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వస్తుందన్నారు.



గత ప్రభుత్వం రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదేళ్లు తీసుకుందని ఆయన ఆరోపించారు. లబ్ధిదారులకు ఇచ్చిన పెన్షన్ కన్నా గత ప్రభుత్వం పబ్లిసిటీ కి పెట్టిన ఖర్చే ఎక్కువన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ముందున్నారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత సీఎం, డిప్యూటీ సీఎం లు ఇస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఇది మంచి ప్రభుత్వమని ప్రజల చేత అనిపించుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షం అనేది లేకుండా ప్రజలు తీర్పు ఇస్తారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జనసేన, టిడిపి, బిజెపి, ముఖ్య నేతలు మరియు కార్పొరేటర్లు, కూటమి పార్టీల కార్యకర్తలు, స్థానికులు తదితరులు లిపాల్గొన్నారు.

# ప్రజలకు సమస్యగా మారిన నూనె పల్లెలో రైల్వే గేట్

**నంద్యాల జిల్లా పల్లెసాక్షి న్యూస్ ప్రతినిధి 02 ఏప్రిల్ 2025 :** నంద్యాల నూనె పల్లె లో రైల్వే గేట్ కు అటు ఇటు పోకుండా ప్రజలకు ఇబ్బంది కలగజేసే విధంగా ఇనుప కమ్మీలు వేసినారు వాటిని వెంటనే తొలగించి ప్రజలకు మేలు చేసే విధంగా నంద్యాల ఎంపీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ న్యాయశాఖ మంత్రి చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి డిమాండ్ చేశారు. నూనెపల్లె నుండి కోయిలకుంట్ల రోడ్డుకు వెళ్లాలన్న అక్కడి నుండి నూనెపల్లి కు రావాలన్నా రైల్వే గేటు ఉన్న ప్రాంతంలో ప్రజలకు అసౌకర్యం కలగజేస్తూ కన్నీళ్లు అడ్డంగా రైల్వే అధికారులు వేశారు దీనివలన ముసలి వాళ్లు గర్భవతులు కండ్లు కనపడని వారు చాలా ఇబ్బంది పడుతున్నారు వంగి ఆ కమ్మీల కింద పోవాలంటే ఎంత బాధ ఉంటుందో ఒక్కసారి మీ కార్యకర్తలతో పరిశీలించండి గత ప్రభుత్వంలో ఎంపీ గారు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తున్నావని నిధులు వచ్చినాయి అని చప్పట్లు కొట్టి కొలతలు వేశారు ఆనాడే మేము తెలియజేసినాము ప్రస్తుతము అండర్ గ్రౌండ్ బ్రిడ్జి రాదు రైల్వే డబల్ లైను నిర్మాణము గిద్దలూరు డిగో మెట్ట వద్ద నిర్మిస్తున్నారు ఇక్కడికి రావాలంటే ఎన్నికల అయిపోతాయి నిర్మాణం జరగదని ఆరోజు తెలియజేస్తూ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు సౌకర్యం కలగ చేయుటకు ఇనుప కమ్మీలను తొలగించాలని నిరాహార దీక్ష చేశాము ఆ నిరాహార దీక్షకు టిడిపి నాయకులు ఏవి సుబ్బారెడ్డి గారు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ముస్లిం ప్రజా సంఘాల వాళ్ళందరూ మద్దతుగా పాల్గొన్నారు ఆటో



కార్మికులు వ్యాపార వర్గాల వాళ్లు కూడా దీక్షలో కూర్చున్నారు కొన్ని రోజులకు ఆ ఇనుప కమ్మీలు తొలగించారు మరల గూడ్స్ రైలు ప్యాసింజర్ రైళ్లు ఎక్కువగా వస్తున్నాయని వేశారు ఎక్కడ రావడం లేదు ప్రజలు మాత్రం నిరంతరం బాధపడుతున్నారు అధికారంలోకి వచ్చేముందు టిడిపి వారు చెప్పినారు ఆ ఇనుప కమ్మీలను పూర్తిగా తొలగిస్తామన్నారు కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా చేశారు ప్రస్తుతం కేంద్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కలసి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణము చేయలేరు కావున ఆ ప్రాంతంలో టిడిపి కౌన్సిలర్ వారి ఇన్చార్జీలు ఎంపీ ఇన్చార్జీలు పరిశీలించి ప్రజలకు సౌకర్యం కలగజేసే విధంగా అడ్డంగా చేసిన ఇనుప కమ్మీలను తొలగించి అందరికీ మేలు చేస్తారని తెలియజేస్తున్న నిరంతరము ఆ ప్రాంతంలో వెళ్లే ప్రజలు ఏ ప్రభుత్వాలు వచ్చినా మా తలరాతలు మారవు మా బతుకులు ఇంతే అని చెప్తున్నారు గర్భవతులు ఇంకా పూర్తిగా బాధపడుతున్నారు ముసలి వాళ్లు బాధపడుతున్నారు ప్రత్యక్షంగా నేనే ఆ కమ్మిల కింద వెళ్తూ కిందపడినాను కావున డిమాండ్ చేస్తున్నాము అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేయలేరు చేసిన దొంగతనాలు దోపిడీలు దౌర్జన్యాలు పెరుగుతాయి తప్ప ప్రజలకు మేలు జరగదు కావున పాదాచారులకు మేలు చేసి ఆ ప్రాంత బ్రిడ్జి కింద ఉన్న ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటారని తెలియజేస్తున్నాను మస్తాన్వలి ఆవాజ్ జిల్లా కార్యదర్శి నంద్యాల

పల్లె సాక్షి
బుధవారం 02 ఏప్రిల్, 2025

అంగరంగ వైభవంగా....

# అమ్మవారి జ్యోతుల ఉత్సవం

**జ్యోతులని దర్శించుకున్న మంత్రి సవితమ్మ**






**సోమందేపల్లి :** తోగట వీర క్షత్రియ ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవం సందర్భంగా సోమందేపల్లి మండలంలోని అమ్మవారిని దర్శించుకున్న లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ గారులి ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గారు అమ్మవారి జ్యోతులను దర్శించుకున్నారు.. అనంతరం ఆలయంలో ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తాదులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీరామ నవమి వేడుకలకు ఎస్పీకి ఆహ్వానించిన కమిటీ సభ్యులు

**పుట్టపర్తి రూరల్ :** గోరంట్ల మండలం కరావులపల్లి గ్రామ సమీపంలో వెలసిన శివుడు,ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలకు రావాలని జిల్లా ఎస్పీ రత్నాను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.



మంగళవారం పుట్టపర్తి లోని ఎస్పి నివాసం వద్ద ఆమెను కలిసి ఆహ్వానించారు. ఈనెల ఆరవ తేదీన గ్రామంలో శివుడు, ఆ ం జ నే య ం స్వా వి ం దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణోత్సవం ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహిస్తున్నామని గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నామని,మొదటి బహుమతి లక్ష రూపాయలు రెండవ బహుమతి70వేలు, మూడో బహుమతి 50 వేలు, నాల్గవ బహుమతి 40 వేల రూపాయలు అందజేయనున్నమని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీరు హాజరు కావాలని ఎస్పీనివారు కోరారు. ఈ సందర్భంగా ఎస్పీని కలిసిన వారిలో ఆలయ నిర్వాహకులు సునీత శంకర్ లాల్ నాయక్, గోరంట్ల జడ్పిటిసి పాలే జయ రామ్ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ ఏడి డాక్టర్ శ్రీరామ్ నాయక్ పుట్టగుండ్లపల్లి వెంకట శివారెడ్డి, ఎర్రామ్జీ శ్రీనివాస్ నాయక్, రాజేష్ నాయక్, రామస్వామి నాయక్, కరావులపల్లి తాండ వాసులు ,తదితరులు ఉన్నారు.


# చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే ప్రజలకు భరోసా వచ్చింది

**ప్రతి నెల ఒకటో తేదీన తలుపుతట్టి పింఛన్ ఇస్తున్నాం**

**త్వరలోనే అర్హులందరికీ పింఛన్లు వస్తాయి**

**పింఛన్ల పంపిణీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రామగిరి :** చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే రాష్ట్రంలో ప్రజలకు ఒక భరోసా వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం



వెంకటాపురం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేస్తూ... వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ ఇంటి వద్దకు పింఛన్ వస్తుందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజలు ఒక అభద్రతాభావంతో ఉండేవారని... ఇప్పుడే ప్రజలకు ఒక నమ్మకం, భరోసా వచ్చిందని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ తలుపుతట్టి పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అర్హులైన చాలామందికి పింఛన్లు తొలగించారని విమర్శలు చేశారు. ఎలాంటి వికలత్వం లేకున్నా చాలామంది పింఛన్లు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి పింఛన్లు కచ్చితంగా తొలగిస్తామని.. అలాగే అర్హులైన అందరికీ త్వరలోనే పింఛన్లు వస్తాయని ఆమె స్పష్టం చేశారు.

# జిల్లా ప్రత్యేక అధికారిని కలిసిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పెనుకొండ :** శ్రీ సత్య సాయి జిల్లాకు ప్రత్యేక అధికారిగా హరి నారాయణ జిల్లాలో ఒకరోజు పర్యటన సందర్భంగా మంగళవారం పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఏప్రిల్ 2న ఓడి చెరువు లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**ఓడి చెరువు :** తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రజల నుంచి ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే . అందులో భాగంగా బుధవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల ఆవరణంలో ఉదయం 9 గంటల నుంచి ఉదయం 12 గంటల వరకు ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ ప్రజా గ్రీవెన్స్ కు ఓడి చెరువు, ఆమడగూరు, నల్లమాడ మండలాల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే గారికి, మాజీ మంత్రికి,మరియు ప్రభుత్వ అధికారులకు విన్నవించు కునేందుకు ఈ ప్రజా గ్రీవెన్స్ చక్కని వేదిక అని



తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు ,టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు ఏర్పాటుచేసిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు ఆయా మండలాల ప్రభుత్వ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. అదేవిధంగా కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు మీడియా ప్రతినిధులు హాజరై ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సాగుభూమిని సారవంతం చేస్తాయి

**ఫారం పాండ్స్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ పిలుపు**

**పెనుగొండ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేస్తున్న పారంపాండ్స్ ను జిల్లాలో విరివిగా చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ రైతులకు






పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం పెనుగొండ రూరల్ పరిధిలోని రా0పురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ కింద చేపడుతున్న పలు పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ తో మరియు డ్వామా ఏపీ పీడితో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పశువుల నీటితొట్టెల నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. పంచాయతీ గ్రామంలో నిర్మించిన మినీ గోకులా లను పరిశీలించి, లబ్దిదారులతో ముచ్చటించారు. గ్రామంలో నిర్మితమవుతున్న ఫారం పాండ్స్ ను తనిఖీ చేసిన ఆయన లబ్దిదారులకు యన్.టి.ఆర్. భరోసా పించన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సాగుభూమిని సారవంతం చేయడం లోనూ, ప్రతి ఏటా రైతులు బహుళ పంటల వైపు మళ్లేలా చేయడంలో ఫారం పాండ్స్ ఎంతగానో సహాయ పడతాయని పేర్కొన్నారు. వ్యవసాయ సాగులో నీటి కొరతను తీర్చి, పంటల దిగుబడిని పెంచడం, తద్వారా రైతుల ఆదాయాన్ని పెంపుదల చేయడం దీని లక్ష్యమని వివరించారు. ఈ పాండ్స్ వలన వర్షపు నీటిని సేకరించి నిల్వ చేసుకోవచ్చుని. నిల్వ చేసిన నీటిని వ్యవసాయానికి, పశువులకు అందించు కోవచ్చని గుర్తుచేశారు. అలాగే చేపల పెంపకం లాంటి వాటిని కూడా చేపట్టేందుకు ఈ ఫారం పాండ్లను వినియోగించుకోవచ్చని రైతులకు స్పష్టం చేసారు. ఇన్ని లాబాలు కలిగి రైతులకు మేలు చేసే ఫారం పాండ్లను విరివిగా చేపట్టేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. ఎంత మందిరైతులు వచ్చినావారందరూ ఉపయోగించుకునేలా పారం పాండ్స్ ను జిల్లా కలెక్టర్ మంజూరుచేస్తారని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆదెమ్మ ఫారం పాండును పరిశీలించారు, అనంతరం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లను కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారు పరిశీలించారు, అంజనప్ప, గంగమ్మ, రత్నమ్మ, లబ్ధిదారులు పింఛన్ ముచ్చటించారు. అనంతరం అరుణ ఆమె గోకులం షెడ్ను పరిశీలించారు, పశువులు తాగునీటి తొట్ల నిర్మాణం కార్యక్రమానికి పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, పిడి నర్సయ్య, సెరికల్చర్ జీడి పద్మావతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

హెడ్మాస్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తక్షణ అరెస్ట్ చేసి

# రిమాండ్ కు తరలించాలి

**సిఐ హేమంత్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించిన గిరిజన సంఘం నాయకులు**

**రాజకీయ ఒత్తిళ్లతో విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ ప్రసాద్ ను కాపాడాలని చూస్తే**

**ఊరుకోం శివశంకర్ నాయక్, మల్లికార్జున నాయక్ హెచ్చరిక**

**ఇటుకలపల్లి/ఎస్. కే. యూ :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సినటువంటి గురువులే విద్యార్థుల పట్ల కీచకులుగా మారి అభం శుభం తెలియని పదవ తరగతి చదువుతున్న



అమాయక గిరిజన విద్యార్థిని అయినటువంటి శ్రావణి పట్ల ఆత్మకూరు జడ్పీ హైస్కూల్ పాఠ శాల ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్ ప్రవర్తించిన తీరు పట్ల జిల్లాలోని యావత్ ప్రజానీకం విస్తుపోయేలా అయిపోయింది అటువంటి హెడ్మాస్టర్ పట్ల పోలీస్ యంత్రాంగం తక్షణం స్పందించి చర్యలు తీసుకొని ఇటువంటి వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు తరలించాలని మంగళవారం ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్ గారికి గిరిజన సంఘం నాయకులు శివశంకర్ నాయక్ మల్లికార్జున నాయక్ తదితరులు వినతిపత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ఎదురుగానే ఒక ఆడపిల్ల అని కూడా చూడకుండా హెడ్మాస్టర్ ఇష్టానుసారంగా కట్టెతో అమ్మాయిపై చేయి చేసుకోవడం వల్ల ఆ అమ్మాయి చేయి ఫ్యాక్టరీ నేడు పరీక్ష కూడా రాయలేని పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఇటువంటి కీచక ఉపాధ్యాయుడి పైన తక్షణం పోలీస్ యంత్రాంగ స్పందించి ఇటువంటి వారిని అరెస్ట్ చేసి చైల్డ్ ఆక్ట్, ఫోక్సో యాక్ట్, మరియు ఇతర కేసులు అమలు చేసి తక్షణమే తన అరెస్ట్ చేసి రిమాండ్ పంపించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున గిరిజనుల ఆందోళన చేపట్టాల్సిన వస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ నాయక్, రాజా నాయక్ ధనుంజయ నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# వారపు సంత వేలం

**పుట్టపర్తి రూరల్ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన పెడబల్లి గ్రామంలో బుధవారం నిర్వహించే వారపు సంత నిర్వాహనకు నేటి రోజున 02-04-2025 తేదీన వేలం వేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి తెలియచేయడం జరిగినది. పెడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో బుధవారం మధ్యాహ్నం 03-00 గంటలకు 2025-26 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధిచి గ్రామ సర్పంచ్ శ్రీమతి %%. మంగ్లీ భాయ్ అద్వర్యం లో పెడపల్లి వారపు సంత వేలం నిర్వహించబడుతుందని, ఆసక్తి కల వ్యక్తులు వేలం లో పాల్గొనవచ్చును అని తెలిపారు.

# మూగజీవాలు దప్పిక తీర్చే బృహత్తర కార్యక్రమం నీటి తొట్టేల నిర్మాణం

**ప్రతి పేద వాడి మొహంలో చిరునవ్వులు చూడాలన్నదే చంద్రబాబు ఆశయం**

**పింఛన్లు పంపిణీ తోపాటు పశువుల తొట్టెల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రిలి లిడాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**నల్లమాడ:** కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల సంబరాలు పల్లెల్లో అంబరాలంటాయి .మొన్న ఉగాది వేడుకలు ...నిన్న రంజాన్ పర్వదినం... నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు



పింఛన్లు పంపిణీ కార్యక్రమంతో ప్రతి పల్లెలో ను పేద ప్రజల మొహాల్లో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది.మూడు రోజులు వరుస పండుగలతో జనం సంబరాల్లో మునిగి తడిసి ముద్దయ్యారు.ఏపీలోని జనం సాహూ చంద్రన్న అంటూ దీవెనలు అందిస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం యర్రవంక పల్లి లో నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో పశువుల తొట్టెల నిర్మాణ పనులకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి మొహాల్లో చిరునవ్వులు చిందించాలే ఉద్దేశ్యంతో పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రజల సంక్షేమం తో పాటు గ్రామాలభివృద్ధి కూడా జరుగుతోందన్నారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో అవినీతి తప్పితే అభివృద్ధి చేసింది లేదన్నారు. కనీసం గుంతలు పడిన



రోడ్లకు తట్టెడు మట్టి వేసిన పాపనా పోలేదన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 4500 కోట్లతో 3వేల కిమి పైగా సిసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 35000 వేల గోకుల షెడ్డుల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు మూగ జీవాల దప్పిక తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెల నిర్మాణం చేపట్టిందని ,ఇది ఎంతో బృహత్తరమైన కార్యక్రమం అని కొనియాడారు. వేసవిలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకాన్ని అవినీతిమయంగా మార్చారని మండిపడ్డారు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 పల్లెలో పండుగ వాతావరణం నెలకొనే విధంగా మూడు వేల కిలోమీటర్ల పైగా సిసి రోడ్ల నిర్మాణం తో పాటు గోకుల షెడ్ల నిర్మాణం నీటి తొట్టెల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలు




ఆదరించాలని మాజీ మంత్రి కోరారు. అనంతరం రెడ్డిపల్లి , నల్ల సింగయ్య గారి పల్లి ఎద్దుల వారి పల్లి తండా దొన్నికోట పులగంపల్లి పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం తో పాటు పశు నీటి తొట్టెల పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలను మాజీ మంత్రి తో పాటు ఎమ్మెల్యే పరామర్శించి వారికి ధైర్యం నింపారు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల ఎంపీడీవో ఆజాద్ శ్రీనివాస్ రెడ్డి ఎపిఓ సూర్యనారాయణ , స్థానిక సర్పంచులు భారతి భాయి , ప్రభాకర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ శివశంకర్ టిడిపి సీనియర్ నాయకులు అన్నం లక్ష్మీనారాయణ , దొన్నికోట కేశవరెడ్డి ,ప్రసాద్ రెడ్డి , సలాం ఖాన్, మధు, వేణుగోపాల్, గడ్డం రమణారెడ్డి ,పవన్ , వెళ్ళమద్ది రమణ ,లక్ష్మన్న , బుట్టి నాగభూషణం, మణి, అరవింద్ ,రమణ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఉగాది పండుగ కు స్వంత గ్రామానికి రావడం

# ఎంతో ఆనందంగా ఉంది

**ఓరువాయి పంచాయతీలో ఎల్లమ్మ జాతరకు హాజరైన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు.**

**నల్లచెరువు :** ఉగాది పండుగ సందర్భంగా జరిగే ఎల్లమ్మ జాతర కార్యక్రమానికి సొంత గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఉగాది పండుగ







పురస్కరించుకొని మంగళవారం ఓరువాయి పంచాయతీలో జరిగిన ఎల్లమ్మ జాతర కార్యక్రమానికి పల్లె కుటుంబ సభ్యులు స్వంత గ్రామం పల్లెవాండ్ల పల్లి కి విచ్చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సొంత గ్రామంలో తన సోదరుల కుటుంబ సభ్యులు, బంధువులు, పలువురి గ్రామస్తుల ఇళ్లకు వెళ్లి అప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి ఓరువాయి పంచాయతీలో ఆటపట్టు కార్యక్రమంలో భాగంగా ఎల్లమ్మ జాతర కార్యక్రమానికి హాజరయ్యారు ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అక్కడ ఏర్పాటుచేసిన ఎద్దుల బండ్ల పోటీలను వారు తిలకరించారు. ఈ వేడుకలకు విచ్చేసిన పంచాయతీ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ పండుగకు సొంత గ్రామానికి విచ్చేయడం అనవాయితీగా సాగుతోందని పేర్కొన్నారు. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఈ జాతరకు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ సొంత గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. జీవితంలో ఏమి ఇచ్చినా స్వంత గ్రామం రుణం తీర్చుకోలేనిది అన్నారు. మా మామయ్య పల్లె రఘునాథ్ రెడ్డి గారి స్వంత గ్రామంలో జరిగే ఈ జాతరకు రావడం ఎంతో ఆనందంగా,అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.మా నాన్న పల్లె రఘునాథ్ రెడ్డి ఇక్కడ జన్మించడం పూర్వ జన్మ సుకృతం అనీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మా నాన్న ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదిగారు అంటే పల్లె రఘునాథ్ రెడ్డి పట్టుదల ,కృషితో పాటు ఆయన తల్లిదండ్రులు, అయన సోదరుల సహకారంతో పాటు ,గ్రామస్తుల ప్రోత్సాహం ఎనలేనిది జీవితంలో మరువలేమైదదన్నారు. మనిషి జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినప్పటికీ సొంత ఊరు ను ఎప్పటికీ మరచిపోలేమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె రఘునాథ్ రెడ్డి సోదరులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విశ్రాంత ఆచార్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె చంద్రశేఖర్ రెడ్డి , పల్లె రామకృష్ణారెడ్డి ,రామలింగారెడ్డి అమర్, పల్లె మధు, గోవింద్ రెడ్డి కుటుంబ సభ్యులు, వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీకాంత్ రెడ్డి లక్ష్మీదేవి వెంకటరమణ, ఒరువాయి పంచాయతీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే హంద్రీనీవా కాలువ గండిని పూడ్చండి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం**



**సోమందేపల్లి :** సోమందేపల్లిలో హంద్రీ నీవా సుజల స్రవంతి కాలువకు పడిన గండిని తక్షణమే పూడ్చాలని జిల్లా కలెక్టర్ కు నీటిపారుదల శాఖాధికారులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత ఆదేశించారు. ఉదయం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ తెగిపోయింది . విషయం తెలుసుకున్న మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ తో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే కాలువ గండి పూడ్చి రైతుల పంట పొలాల్లోకి నీరు పోకుండా అడ్డుకోవాలని పంట నష్టం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించిన మంత్రి సవితమ్మ గారు...

## శక్తి యాప్ పై అవగాహన కల్పిస్తున్న పోలీస్ బృందాలు

**పుట్టపర్తి రూరల్:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా మహిళలకు ,బాలికలకు శక్తి యాప్ డౌన్లోడ్ పై శక్తి బృందాలు విస్తృతంగా



అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, దుకాణాల వద్ద, మహిళలకు విద్యార్థులకుఅత్యవసర సమయంలో మహిళలు శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ ఎలా వినియోగించుకోవాలని, తెలియజేశారు. ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని తెలిపారు ఈ సందర్భంగామహిళా పియస్ డిఎస్పీ ఆదినారాయణ ,పర్యవేక్షణలో శక్తి బృందా కళాశాల విద్యార్థినులకు , బస్టాండు రైల్వేస్టేషన్లో , మార్కెట్ ప్రధాన కూడలిలో మహిళలకు ,శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి మొబైల్ కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమయాల్లో మొబైల్ ను 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు.దగ్గర్లోని పోలీసులు 5 నిమిషాల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా ఈ యాప్ లో ఇంట్లో నుంచే ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు.శక్తి టీం యొక్క పనితీరు, శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ యొక్క ఉపయోగాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్, డయల్ 112, 181, చైల్డ్ లైన్ 1098 , సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెం 1930 యొక్క ఉపయోగాలు ,జరుగుతున్న మోసాలు, సోషల్ మీడియా ప్రభావం, మొదలైన విషయాల పై అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాలల్లోనే విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు సైబర్ నేరాలు, వంటి వాటిపై శ్రీ సత్య సాయి జిల్లాలో శక్తి బృందాలు పోలీస్ అధికారులు ,సిబ్బంది అవగాహన చేస్తున్నారు.

# ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్..

**అభివృద్ధిలో రాయదుర్గాన్ని అగ్రభాగాన నిలుపుతాం....ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**సజావుగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం...ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉంది**

**వేసవికాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు...జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :**



గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి విప్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయానికి చెందిన కళ్యాణమండపంలో ప్రజల నుంచి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలు విప్, జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అభివృద్ధిలో రాయదుర్గం నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తాళ్లకెర గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇళ్లు, పెన్షన్లు కావాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గ్రామంలో ఒక కోటి 47 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైన్లను మంజూరు చేస్తామన్నారు. పీహెచ్సి భవనం, సబ్ సెంటర్ పునర్నిర్మాణం చేస్తామని, ఇల్లు, స్థలం లేని వారికి ఇల్లు, స్థలం అందించేలా చూస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో స్థలం,



ఇల్లు లేని వారు ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారని, పేదరికం లేని సమాజ నిర్మాణాన్ని సాధించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండాలని ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారన్నారు. గ్రామాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయొచ్చు, అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అనేది చూసుకొని ప్రభుత్వం నుంచి సహాయం చేసే ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఈరోజు ప్రభుత్వ విప్ తో కలిసి పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే సంబంధిత లబ్ధిదారుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం కావాలంటే చేయడం, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా చేపట్టడం జరుగుతోందని, పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఏ గ్రామంలోగానీ, ఏ పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా ప్రతిరోజు ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు,



మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. వేసవికాలంలో ఎటువంటి సమస్య లేకుండా తాగునీటిని అందించడంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఎలాంటి నీరు తాగుతున్నారు అనేదానిపై నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని హెల్త్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కరువు జిల్లాలో ఎక్కడ వర్షం పడుతుందో అక్కడే నీటిని నిలబెట్టేలా వాటర్ స్టోరేజ్ స్ట్రక్చర్స్ ని కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఆ తరువాత గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెకు విప్, జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఏడు రోజుల్లోగా పశువుల నీటి తొట్టెను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు రామప్పకు చెందిన పశువుల షెడ్ ను విప్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన పశువుల షెడ్ ను ఉపయోగించుకోవాలని రైతుకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా పర్యటకశాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీల

# నిర్వహణకు ఏర్పాట్లు

**ధర్మవరం :** స్థానిక పట్టణ గవర్నమెంట్ హై స్కూల్ మైదానంలో ఈ నెల 6 నుంచి 9 వతేదీ జరగనున్న 15వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర ఛాంపియన్ షిప్ పోటీలకు




ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నామని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్య ప్రకాష్ తెలిపారు. మంగళవారం రోజున వారు మాట్లాడుతూ. దివంగత వ్యాయామ ఉపాధ్యాయులు ఊకా అశ్వర్థ నారాయణ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు . గతంలో అశ్వర్థ నారాయణ శిక్షణలో చాలామంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగారన్నారు. ఈ టోర్నమెంట్ ను హాకీ ఆంధ్ర ప్రదేశ్ సౌజన్యంతో, హాకీ శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... హాకి పోటీలకు వివిధ జిల్లాల నుంచి 22 జట్లు పాల్గొంటాయని, ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారని వెల్లడించారు. క్రీడాకారులకు భోజన, వసతి, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# నీటి తొటిల నిర్మాణానికి భూమి పూజ

**మడకశిర :** పశువుల కు త్రాగడానికి అవసరమైన నీటిని నిల్వ చేయడానికి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మంగళవారం యు. రంగాపురం గ్రామంలో మూగజీవులు నీటిని సేవించడానికి నీటిని నిలువ చేయడానికి అవసరమైన



నీటితోటిల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా మూగజీవులు మేతకు వచ్చినప్పుడు మేత మేసిన తర్వాత త్రాగడానికి వాటికి అవసరమైన నీరు గతంలో చెరువులు, కుంటలు, బావులలో, దిగి మూగజీవులు నీటిని సేవిస్తుండేవని అయితే వర్షాభావ పరిస్థితుల మూలంగా ఈ ప్రాంతంలో మూగజీవులకు పై పేర్కొన్న వాటిలో తాగడానికి నీరు లేవు. దీంతో వాటికి సకాలంలో తాగడానికి నీరు అందించడానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గ వ్యాప్తంగా 280 నీటి తోటీలను ఏర్పాటు చేయు విధంగా ప్రభుత్వం అనుమతించడం జరిగిందన్నారు. దీంతో మడకశిర మండలంలో 113 నీటి తోటిలను నిర్మిస్తున్నట్లు గ్రామీణ ఉపాధి హామీ మండల అధికారి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి అమర్ నాథ్, ఎంపీడీవో సోనీ బాయ్, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి....ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ**

**పామిడి :** అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి ఎంపిడిఓ తేజోష్ణ, టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి పేర్కొన్నారు. అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి మండల పరిదిలోని కండ్లపల్లి, పొగురూరు గ్రామాల్లో మంగళవారం ఇంటి వద్దకే వెళ్ళి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్బంగా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని ప్రతినెల ఏదో ఒక గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెన్షన్ల పంపిణీ చేపడుతుండటమే అందుకు నిదర్శనం అన్నారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా



పెన్షన్లను తొలిరోజే వందశాతం పంపిణీ చేసేందుకు అదికారులతో కలిసి అన్నిరకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేరస్తూ అభివృద్దే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ది రెండింటిని సమతూకంలో తీసుకెళ్ళటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాత్రమే సాద్యం అని తెలిపారు. అనంతరం ఆయాగ్రామాల్లో పశువుల తొట్టిల నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె సాక్షి
బుధవారం 02 ఏప్రిల్, 2025

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

### శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే రాజప్ప,, మున్సిపల్ కమిషనర్ కే. పద్మావతి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు

పెద్దాపురం ( శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ) ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి








కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో వేంచేసి భక్తులచే నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మ వారి దేవస్థానంలో దేవదాయ - ధర్మదాయ శాఖ అధికారులు ఉత్తర్వులను అనుసరించి సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారిణి అయిన కే విజయలక్ష్మి వేసవి వేసవిలో మండుటెండల దృశ్యా భక్తుల దాహార్తికై బుధవారం అనగా 01-04-2025 తేదీ న మజ్జిగ ,చల్లని మంచినీళ్లు పంపిణీ చేసే చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల.చినరాజప్ప మరియు, పెద్దా పురం మున్సిపల్ కమిషనర్ కే.వి.పద్మావతి , పెద్దాపురం పురపాలక మాజీ చైర్మన్, శ్రీ వత్సవాయ రాజా సూరిబాబు రాజు వార్లు చేతులమీదుగా మజ్జిగ ,చల్లని మంచినీళ్లు పంపిణీ చేయు చలివేంద్రం ను ప్రారంభించ్చినారు. అనంతరం దేవస్థాన సిబ్బంది కూడా భక్తులకు మజ్జిగ వితరణ చేసినారు. కావునా భక్తులు అందరూ చలివేంద్రాన్ని వినియోగించు కోవలసిందిగా దేవస్థాన సహాయ కమిషనర్ , కార్యనిర్వాహనాధికారిణి అయిన కే. విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. .ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి. ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

### పెన్షనర్స్, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడిగా

# ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుడు పాండురంగారావు ఎన్నిక

**ఆదోని, ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదోని నియోజకవర్గం పెన్షనర్స్, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడిగా ఆర్టీసీ రిటైర్డ్ కార్మికు డు పాండురంగారావు



గారిని నియమించడం జరి గింది. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గౌరవనీయులు సాయి ప్రసాద్ రెడ్డికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సాయి ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగి కార్మికులకు ఎంతో మేలు జరిగిందని, వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించారని ఈ విషయం కార్మికులు మరిచిపోరాదని తెలియజేశారు ఈ సందర్భంగా పెన్షనర్స్, ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పాండురంగారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జగన్మోహన్ రెడ్డి గారు, అదేవిధంగా సాయి ప్రసాద్ రెడ్డి , నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక పెన్షనర్స్, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో , ప్రచారా సీనియర్ నాయకుడు పెరిగేలా నారాయణ, కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఎస్ గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

### ప్రమాదంలో తిరుమల భద్రత - భక్తుల రక్షణ కోసం

# కేంద్రం జోక్యం అవసరం...

**ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి తిరుపతి గురుమూర్తి ఎంపీ లేఖ...**

**గూడూరు ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి :** తిరుమలలో ఇటీవల భద్రతా లోపాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి లేఖ రాశారు. ఈ భద్రతా లోపాలు భక్తుల జీవితాలను ప్రమాదంలో పడేయడంతో పాటు, వెంకటేశ్వర స్వామివారి పవిత్ర ఆలయ పవిత్రతను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమింపబడిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రస్తుత పరిపాలణా వ్యవస్థ భద్రతా చర్యలను సమర్థంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. తిరుమలలో భద్రత లోపాల గురించి ఈ లేఖలో వివరిస్తూ భక్తులు, భక్తులు పవిత్రంగా బావించే తిరుమల భద్రత ప్రమాదంలోకి నెట్టబడిందని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి ముందు జనవరి 8న తిరుపతిలో జరిగిన విషాదకరమైన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. యాభై మందికి పైగా భక్తులు గాయపడ్డారని అన్నారు. ఈ విధ్వంసకర సంఘటన జరిగినప్పటికీ, టిటిడి పరిపాలనలో అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నారు. భద్రతా చర్యలు పర్యవేక్షణకు ప్రత్యేక అదికారి లేకపోవడం భద్రత గణనీయంగా పడిపోయిందని తెలిపారు. తిరుమల భద్రతకు బాధ్యత వహించే వ్యవస్థల మధ్య సమన్వయం కొరవడడం సమస్యను మరింత తీవ్రతరం చేసిందని తెలియజేశారు. రెండు రోజుల క్రితం విజిలెన్సు తనికీలలో ఏకంగా మద్యం పట్టుబడటం బెల్టు షాపు నడుపుతున్నారు అని వార్తలు రావడం శోచనీయమని ఎంపీ అన్నారు. అన్నదానం క్యూ లైన్ లో సరైన నియంత్రణ లేక భక్తులు ప్రమాదానికి గురైన సంఘటన ప్రస్తుత భద్రతా అమలులో ఉన్న లోపాలను బయటపెట్టిందన్నారు. జనవరి 20 తారీఖున అలిపిరి చెక్‌పాయింట్ వద్ద భద్రతా వైఫల్యం వలన భక్తులు మాంసాహార పదార్థాలు (ఎగ్ బిర్యానీలు) తిరుమలకు తీసుకువెళ్లి తిన్నారని తెలిపారు. ఇది ఆలయ పవిత్రతను దిగజార్చే చర్యగా భావించాలని పేర్కొన్నారు. మార్చి నెలలో అలిపిరి చెక్‌పాయింట్ ద్వారా నిషేధిత పదార్థాలు (మద్యం, గంజాయి) తీసుకువచ్చి తిరుమలలో వినియోగించిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. మార్చి చివరి వారంలో అటవీ శాఖ అధికారులు టీటీడీ అనుమతి లేకుండా పాపవినాశనం జలాశయంలో బోటింగ్ నిర్వహించారు. టీటీడీ ఈ ఘటనపై స్పందించాల్సిన అవసరాన్ని నిర్లక్ష్యం చేయడం, భద్రతా విభాగాల మధ్య సమన్వయం లోపించిందని స్పష్టంగా తెలియజేస్తోందని తెలిపారు. నిన్నటికి నిన్న మానసిక స్థిరత లేని వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో ఎలాంటి తనిఖీ లేకుండా అలిపిరి చెక్ పాయింట్‌ను దాటి తిరుమల ఘాట్ రోడ్డులో ప్రయాణించి తిరుమలకు చేరుకున్న ఘటన తీవ్ర భద్రతా లోపాన్ని సూచిస్తుందని ఈ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల భక్తుల రక్షణ, భద్రత కోసం అత్యవసరంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తిరుమల భద్రతను పటిష్టపరిచేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ మద్దిల గురుమూర్తి పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ పవిత్ర క్షేత్రం భద్రతా పరంగా మరింత బలమైన ప్రణాళికలు అవసరమని, భక్తుల రక్షణకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోడీని, హెూం మంత్రి అమిత్ షాని కోరారు.

# టిడ్కో వద్ద లైన్ మెన్ ల చేతివాటం

**కొత్త మీటర్ లు వేసేందుకు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు**

**పాలకులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**

**మండపేట ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి :** మండపేట టిడ్కో ఇళ్ళ వద్ద కొత్తగా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు ట్రాన్స్ కో లైన్ మెన్ లు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. 5000 నుండి 7000 వరకు నచ్చిన విధంగా అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకు ఇవ్వాలి అని అడిగితే గొడవకు కూడా దిగుతున్నారని వాపోతున్నారు. సమస్యను వీబీసీ న్యూస్ ట్రాన్స్ కో ఏఈ మీరావత్ ముని దృష్టికి తీసుకు వెళ్లగా అలా ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వక్కర లేదన్నారు. అపార్ట్మెంట్ లలో కొన్ని చోట్ల మీటర్ బోర్డుకు ఇంటికి వైర్ కనెక్షన్ లు ఇవ్వలేదన్నారు. అలాంటి చోట్ల కేవలం వైర్ మాత్రం తెచ్చుకుంటే సరిపోతుందన్నారు. నాణ్యమైన వైర్లు వాడితే అవి ప్రయివేటు ఎలక్ట్రీషియన్ ల ద్వారా ఏర్పాటు చేసుకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. కేవలం పోల్ కనెక్షన్ మాత్రం తమ సిబ్బంది కలపాల్సి ఉందన్నారు. ఇందుకు ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అలా ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

### 20 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష పడేవిధంగా కేసులు నమోదు చేసిన

# 1 అండ్ 2 ట్రాఫిక్ సిఐలు

**కాకినాడ ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి :** శుక్రవారం అనగా ( 01 .04..2025)వ తేదీన, కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపిఎస్ వారి ఉత్తర్వులు ప్రకారము, కాకినాడ








ఎస్డిపిఓ, దేవరాజ్ మనీష్ పాటిల్ ఎఎస్పి వారి పర్యవేక్షణలో, కాకినాడ పట్టణంలో , రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని ఉద్దేశంతో కాకినాడ ట్రాఫిక్ 1 అండ్ 2 పోలీస్ స్టేషన్ పరిధిలో, త్రాగి వాహనం నడుపుతున్న వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 20 కేసులను బుక్ చేయడం జరిగింది. వాహన తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన వాహనదారులకు శ్రీశ్రీశ్రీ ఆర్ డ్ అడిషనల్. జ్యూడిషల్ 1ఎస్ టి, క్లాస్ మేజిస్ట్రేట్, కాకినాడ. .శ్రీ దేవి (ఎజెఎఫ్సిఎం) కోర్టులో మొత్తం 20 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష విధించడం అయినది.. వాటిలో ట్రాఫిక్ 1 పిఎస్ - 10 , , ట్రాఫిక్ 2 పిఎస్ 10 కేసులు మొత్తం 20 మందిలో 10 మందికి 2 రోజులు జైలు శిక్ష విధించారు. 10 మందికి ఒక్కొక్కరికి Rs. 10,000/- చొప్పున మొత్తం రూ. 1,00,000/- జరిమానా విధించడం అయినదని కాకినాడ ట్రాఫిక్ వన్ అండ్ టు సర్కిల్ ఇన్స్పెక్టర్లు అవినీతి పై నిఘా తెలుగు దినపత్రికకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

### మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై...

# చర్యలు తీసుకోండి

**ఎమ్మెల్సీ రాజశేఖరంకు సి.వై.ఎఫ్ మూర్తిరాజు బృందం వినతి.**

**కాకినాడ: ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి :** పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల వివిధ మతాలకు చెందిన వ్యక్తులు అనేకమైన వీడియోలు విడుదల చేస్తూ క్రైస్తవ



సమాజాన్ని గందరగోళానికి గురిచేస్తు న్నారు. ఇలాంటి పరిస్థితికి స్వస్తి పలకాలని మనవి చేస్తూ ఎంతో సున్నితమైన, భావో ద్వేగమైన ఈ సమస్యను సోషల్ మీడియాలో కొంత మంది కుల,మత విద్వే షాలను రెచ్చగొడుతూ వీడియోలు చేస్తున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంకు, కాకినాడ జిల్లా ఏ ఎస్పీ ఎం.జె.వి భాస్కరరావుకు సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు బృందం మంగళవారం వినతిపత్రం అందజేశారు. దీంతో ఎమ్మెల్సీ స్పందిస్తూ ప్రవీణ్ పగడాల మృతి చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కులమతాలకతీతంగా కలిసి జీవించాలన్నారు.ఈరోజుల్లో సోషల్ మీడియా ప్రజలను చాలా తప్పుదోవ పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ భావప్రకటన స్వేచ్ఛ ప్రకారం అందరూ అభిప్రాయాన్ని నిర్భయంగా తెలపవచ్చని కానీ కుల,మత ఉద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివైఎఫ్ అడ్వైజర్ కంభం అనిల్ జాన్సన్,సివైఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ దూదిపాల్ శ్రీనివాస్,ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, సివైఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వల్లూరి నానాజీ, పి జీవన్ పాల్, ఎస్ సామ్యూల్, కె జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

### రాజమహేంద్రవరంలో....

# అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన

**సాంస్కృతిక రాజధాని ప్రాంతంలో 500 కి పైగా ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు**

**శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు**

**లాలా చెరువు రోడ్డులో ప్రదర్శనల కు ఏర్పాట్లు - కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి :** రాజమహేంద్రవరం నగరంలోని లాలా చెరువు రహదారి ప్రధాన మార్గంలో "అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన" కు సాంస్కృతిక




శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు ఎమ్. మల్లిఖార్జున రావు లతో "అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన" గొడప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో , దేశ వ్యాప్తంగా ఉన్న కళలకి ప్రాధాన్యతా కలుగచేస్తూ, రాష్ట్ర కళాకారులు ప్రతిభకు తగిన గుర్తింపు తీసుకుని, తిరిగి పూర్వ వైభవం తీసుకుని రావడం లో ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఏప్రియల్ 4 వ తేదీ శుక్రవారం లాలా చెరువు రహదారి మార్గంలో " అమరావతి చిత్ర కళా వీధి ప్రదర్శన" ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికీ 500 కి పైగా కళాకారులు వారి చిత్ర కళా ప్రదర్శనల్ని ప్రదర్శించే క్రమంలో పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక రాజధాని కేంద్రమైన రాజమండ్రీ లోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ ని ఈ కార్యక్రమం ద్వారా వొచ్చే నిధుల్ని వెచ్చించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించే వారు www.amaravatiartfestival.com ద్వారా వారి పేర్లు నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేతన గార్గ్ కోరారు.


### ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లో...

# 37 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత

**కూటమి ప్రభుత్వానికి దక్కింది**

**కాకినాడ రూరల్ఎమ్మెల్యే పంతం నానాజీ**

**కాకినాడ రూరల్ ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి :** కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో పశువుల తొట్టి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని



శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి అనేది మొదలైందని, గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల సమస్యలపై దృష్టి సారించి అవి నెరవేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లో సుమారుగా కాకినాడ రూరల్ నియోజ కవర్గం లో 37 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసామని,ఇంకా సి ఎస్ ఆర్ నిధులతో డ్రైన్‌లు, మంచినీటి సదుపాయాలు వంటి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశీయ నౌకారంగం అభివృద్ధికి కోస్టల్ షిప్పింగ్ బిల్లు దోహదం

**కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ, ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి :** దేశీయ నౌక రంగం అభివృద్ధితో పాటు మారి టైం రంగంలో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కోస్టల్ షిప్పింగ్ బిల్లు దోహదం చేస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న కోస్టల్ షిప్పింగ్ బిల్లు - 2024 పై మంగళవారం లోక్ సభ లో జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. భారతదేశం 7, 500 సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్నప్పటికీ సరుకు రవాణా కేవలం 7 శాతం మాత్రమేనన్నారు. ఈ బిల్లు ద్వారా తీర ప్రాంతంలో సరుకు రవాణా సులభతరం అవుతుందని తద్వారా రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు దేశీయ నౌకారంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదం చేస్తున్నారు. కోస్టల్ షిప్పింగ్ బిల్లులో తీర ప్రాంతంలో చమురు అన్వేషణ మరియు పరిశోధనలను చేర్చడం అభినందనీయమని, తద్వారా దేశంలో చమురు అన్వేషణలకు మరింత ఊతం లభిస్తుందన్నారు, అలాగే



షిప్పింగ్ బిల్లు ద్వారా దేశంలో నౌకల నిర్మాణ రంగానికి ప్రోత్సాహం లభించి, విదేశీ నౌకలపై ఆధారపడడం తగ్గించడంతోపాటు పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాలతో పాటు భారతీయ యజమాన్యంలోని నౌకలకు లైసెన్సింగ్ అడ్డంకులు తొలగిపోతాయన్నారు. అలాగే డీప్ వాటర్ పోర్ట్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందుతున్న కాకినాడ నేడు షిప్ బిల్డింగ్ మరియు మారిటైం హబ్ గా మారుతుందన్నారు, దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కాకినాడ లో నౌకల నిర్మాణరంగం అభివృద్ధి చేసేం దుకు పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, కోస్టల్ బిల్లు ద్వారా తీర ప్రాంతంలో సరుకు రవాణా మెరుగవ్వడంతో పాటు, నౌకల నిర్మాణరంగం అభివృద్ధి చెందుతుందని తక్షణం కోస్టల్ షిప్పింగ్ బిల్లు-2024 ను ఆమోదించాలని ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

## వాగు ఆక్రమణలో ఉన్న ముళ్ల కంచను తొలగించిన
# రెవెన్యూ అధికారులు

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 01 పల్లె సాక్షి** కాసినాయన మండలం గొంటువారిపల్లె గ్రామంలో ప్రభుత్వ వాగును ఆక్రమించి చుట్టూ ముళ్ల కంచ వేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి గ్రామస్తులు అనేకసార్లు తీసుకెళ్లడంతో మూడు రోజుల క్రితం స్పందించి కాసినాయన తహశీల్దారుకు ఆదేశాలు జారీ చేశారు.తహసిల్దారు వెంటనే వాగు ఆక్రమనను పరిశీలించి చుట్టూ ఎర్ర జెండాలతో హద్దులు నిర్ణయించి హెచ్చరిక బోర్డులను పాతి వాగును స్వాధీనం చేసుకున్నారు. అయితే సోమవారం కొందరు దుండగులు హెచ్చరిక బోర్డును తొలగించారు.ఈ విషయం బద్వేల్ %=ణూ% చంద్రమోహన్ దృష్టికి వెళ్లడంతో వాగు ఆక్రమణ లో ఉన్న ముళ్ల కంచను వెంటనే తొలగించాలని,హెచ్చరిక బోర్డును తొలగించిన





వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కాసినాయన తహసీల్దారు వెంకటసుబ్బయ్య వెంటనే స్పందించి ,హెచ్చరిక బోర్డులను తొలగించిన ప్రదేషమును పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ అధ్యర్యములో మంగళవారం రెవెన్యూ సిబ్బంది ముళ్ల కంచను తొలగించారు.కంచను తొలగించడంతో స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అధికారులు ఆక్రమణలో వున్న చుట్టూ వున్న ముళ్ల కంచను కూడా తొలగించి చుట్టూ ఫిన్సింగ్ గుంత తీసి మరల ఆక్రమణకు గురి కాకుండా వాగును కాపాడాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యకమములో విఆర్వో నాయబ్ రసూల్,సర్వేయర్ నవదీప్,వి ఆర్ ఏ మహేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక తరలింపులో
# తహసీల్దార్ ఎస్.రవి వివక్ష

**టిడిపి నాయకులు రాఘున్న.**

**మంత్రాలయం ఏప్రిల్ 1 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** తుంగభద్ర నది నుంచి ఇసుక తరలింపులో తహసీల్దార్ ఎస్ రవి కి వివక్ష చూపడం తగదని టిడిపి నాయకులు కలుదేవకుంట రాఘున్న ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి లు తుంగభద్ర నది నుంచి ఇసుక రవాణా చేసుకోవచ్చని చెబుతున్నారు. కానీ తుంగభద్ర నదికి రీచ్ పాయింట్ లేదని తుంగభద్ర నది నుంచి ఇసుక తరలింపును అడ్డుకుంటున్నారని ఇదే అందరికీ వర్తించే విధంగా చర్యలు ఉండాలి కానీ కేవలం కొందరి ట్రాక్టర్లు మాత్రమే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు లేవని విమర్శించారు. విఆర్ఓలు,విఆర్ఏల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తిట్లు తిట్టడం జరుగుతోందని తెలిపారు. ఇసుక తరలింపు పై వివక్ష చూపుతున్న తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.



## 10,011బియ్యపు గింజలపై
# శ్రీరామ నామము

**ఒంటిమిట్టలో జరిగే సీతారాముల "కళ్యాణానికి వినియోగించే తలంబ్రాలలో కలపటానికి సమర్పించిన.. సోదరి బలస రజనీ పుష్పహాస్**

**కడప బ్యూరో, ఏప్రిల్ 01 పల్లె సాక్షి** సోదరి బలస రజనీ పుష్పహాస్ ఎంతో భక్తితో, నిరంతర శ్రమతో, తన స్వహస్తాలతో10,011బియ్యపు గింజలపై శ్రీరామ నామము





లిఖించారు. మంగళవారం ఒంటిమిట్ట ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో, మేళతాళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామచంద్రునికి అక్షింతలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో అక్షింతలపై వ్రాసిన వారికి ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం తరఫున సత్కారం చేసారు. ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం వారు రాయచోటి ఆర్యవైశ్య సంఘం వారికి హృదయపూర్వకఅభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మనోహర్ బాబు మరియు కార్యదర్శి వల్లంకొండు వెంకటసుబ్బయ్య, సభ్యులు కిరణ్ కుమార్ మరియు గౌరవాధ్యక్షులు మధుసూదన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాత కలెక్టరేట్, పాత రిమ్స్ భవనాలను పరిశీలించిన
# జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప బ్యూరో ఏప్రిల్ 1: పల్లె సాక్షి** పోటీ పరీక్షల సంసిద్ధం అయ్యే విద్యార్థులు కోసం బీసీ భవన్ ను మరింత వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పాత రిమ్స్, పాత కలెక్టరేట్లోని ప్రాంగణాలను,భవనాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాత రిమ్స్ లోని ఖాళీ స్థలాల ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం పాత రిమ్స్ వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన బీసీ వెల్ఫేర్ భవనాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారితో కలిసి మీటింగ్ హాలు ,తరగతి గదులు, ఇతర రూములను పరిశీలించారు. బీసీ వెల్ఫేర్ భవన్ ఫండ్స్, మెయింటెనెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు.బీసీ వెల్ఫేర్ భవనాన్ని మరింత వినియోగం లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాత కలెక్టరేట్ లోని ప్రాంగణాలను, గదులను పరిశీలించి అక్కడి గత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బి.సి వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## మాజీ ముఖ్యమంత్రి వైయస్, రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు
# రంగులు కొట్టిన దృశ్యం





**ఆదోని,ఏప్రిల్,01,టుడే పల్లెసాక్షి** ఆదోని మండల పరిధిలోని చిన్న పెండేకల్లు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం గత 15 ఏళ్ల క్రితం గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేశారు. అయితే వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం చుట్టూ శిథిలాపతకంలో పెచ్చులూడి ఉండడంతో గ్రామంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కు నూతనంగా రిపేరు చేసి రంగులు దిద్దారు... దీంతో గ్రామస్తులు వైకాపా పార్టీ నాయకులు కృతజ్ఞతలు ఒకరు నోకరు తెలుపుకు న్నారు...

## విడో పెన్షన్ అందించిన...
# తెదేపా నాయకులు



**బెల్లంకొండ ఏప్రిల్ 1,పల్లె సాక్షి,** మండల కేంద్రం లోని సుగాలి కాలనీకి చెందిన సపావత్ రాము లు నాయక్ మూడు నెలల క్రితం అనారోగ్యంతో మరణించారు. తనకి వృద్ధాప్య పింఛన్ వస్తూ ఉండటంతో.. మరణిం చిన అనంతరం తన భార్య సపావత్ చిల్కి బాయ్ వీడో పెన్షన్ బదిలీ చేయించుకున్నారు.మూడు నెలల పెన్షన్ రూ.12 వేలను రాష్ట్ర మైనారిటీ తెదేపా ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ సర్పంచ్ గడిపర్తి జ్యోతి సముద్రం ఉప సర్పంచ్ కొండవీటి అబ్దుల్ రజాక్ మాజీ సర్పంచ్ సయ్యద్ జాని సచివాలయ సిబ్బంది మంగళవారం అందించారు.ఏ కాలంలో మూడు నెలల పేన్షన్ అందించిన నాయకులకు సచివాలయ సిబ్బందికి చిల్కి బాయి కృతజ్ఞతలు తెలిపింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి...
# పెన్షన్ అందేలా చూడండి..


**మున్సిపల్ కమీషనర్**

**బద్వేలు, ఏప్రిల్ 01 పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు పట్టణంలోనీ అర్హులైన ప్రతి ఒక్కరికి సజావుగా పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ వి వి నరసింహా రెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం బద్వేలు పురపాలక సంఘంలోనీ మడకల వారి పల్లె సచివాలయ పరిధిలో పెన్షన్ పంపిణీలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సిబ్బందికి తెలిపారు.

## గ్రామ దేవత మంచాలమ్మ కు విశేష పూజలు..

**అమ్మ వారికి బంగారు హారాలతో విశేష అలంకరణ**

**మంత్రాలయం ఏప్రిల్ 1 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు):-** తుంగభద్ర నది తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మ కు మంగళవారం పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక విశిష్టమైన వారం కావడంతో అమ్మ వారి అర్చకులు నరేంద్ర స్వామి మంచాలమ్మకు వేకువ జామున నుండే విశేష పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పసుపు, కుంకుమ తో అభిషేకం చేపట్టారు. అనంతరం విశేష క్షీరాభిషేకం నిర్వహించారు.అమ్మ వారికి విశేష పుష్పాలతో, సువర్ణ హారాలతో ఆకర్షణీయంగా చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ శ్రీ మన్ మూలరామ పూజ కార్యక్రమం పూర్తి చేసుకోని నేరుగా అమ్మవారి గర్భాలయం కు చేరుకొని విశేష పుష్పాలను అమ్మవారికి సమర్పించారు.అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ విశేష మహా మంగళ హారతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అధికారులు, వరధేంద్ర స్వామి,నరేంద్ర స్వామి,అమ్మవారి ఆలయ అధికారి కౌతాలప్ప స్వామి,పూజ నిర్వాహకులు రవి గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పశువు తాగే తొట్టికి భూమి పూజ

**వెల్దుర్తి ఏప్రిల్ 1 ( పల్లె సాక్షి)** మంగళవారం వెల్దుర్తి గ్రామపంచాయతీ నందు పశువులు రాగే తొట్టి నిర్మాణానికి భూమి పూజ చేశారు. సి డి సి ఎల్ ఆర్ సి జిల్లా అధికారి వెంకట రమణయ్య మాజీ ఎంపీపీ తెలుగుదేశం సీఎం నాయకు లు %ాజు% జ్ఞానేశ్వర్ గౌడ్ పశువులు తాగే నీటి తొట్టికి భూమిపూజ చేశారు ఉపాధి హామీ పథకం కింద మండలానికి21 నీటితోట్లు మంజూరు అయ్యాయి ఒక తొట్టి నిర్మాణానికి33 వేలు మంజూరు అయ్యాయి. అని అధికారులు తెలిపారు బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో నీటి తొట్టి నిర్మాణానికి భూమి పూజ చేశారుకార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సుబ్బారాయుడు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో కే పి డి పద్మావతి ఏపీవో లక్ష్మన్న ఈసీ పృథ్వి అధికారులు పాల్గొన్నారు






## పెన్షన్లతో లబ్ధిదారులకు
# ఆర్థిక భరోసా

**టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి.**

**మంత్రాలయం ఏప్రిల్ 1 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** పెన్షన్లతో ప్రభుత్వం లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి



పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ కార్యక్రమంలో భాగంగా సౌలహళ్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని గత వైసిపి పాలనలో ఒకటవ తేదీ ఆదివారం వస్తే మూడో తేదీ పెన్షన్ పంచే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు చొరవతో అలాంటి సమస్య లేకుండా 1 వ తేదీ సెలవు వచ్చినా కూడా ఒక్కరోజే ముందే డబ్బులు అధికారుల ద్వారా పెన్షన్ పంపిణీ చేసి లబ్ధిదారు కళ్ళలో కూటమి ప్రభుత్వం ఆనందం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ ఆర్.లక్ష్మయ్య, , జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాలపల్లి లక్ష్మన్న, మాలపల్లి వీరేష్ బోయ శివరాముడు, ఆంజనేయ్య, రమేష్, షాహిద్ అలీ,కమ్మరి ఆంజనేయ్య, పెద్దనరసింహులు, బాషా, రమేష్, లక్ష్మి కాంత్, వీరేష్, మరియు టీడీపీ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకాలంలో ఇంటి పన్నులు చెల్లించండి.!

**ఈఓఆర్డి-గిరిరెడ్డి**

**బెల్లంకొండ ఏప్రిల్ 1,పల్లె సాక్షి,** మండలంలోని13 గ్రామ పంచాయ తీలలో గ్రామస్తులు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని ఈఓఆర్డి వెంకటగిరి రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో దుకాణా దారుల నుండి పన్నులను వసూలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇంటి పన్నును తప్పనిసరిగా చెల్లించాలని పన్నుతో గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల



కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పంచాయ తీల్లో పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా వీధిలైట్లు నిర్వహణపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఇళ్ల నుండి సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించి ఎరువులు తయారు చేసి ఆదాయం పొందేలా చర్యలు తీసు కుంటున్నామని వివరించారు. గ్రామాల్లో చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకుండా పంచాయితీ కార్మికులకు అందజేయాలని కోరారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్
# అవ్వాతాతలకు ఒక వరం

## టీడీపీ నాయకులు స్పష్టం..

**పెద్దకడబూరు,ఏప్రిల్ 01 (టుడే పల్లెసాక్షి )** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అవ్వాతాతలకు వరంలాంటిదని టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు ఈరన్న,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు స్పష్టం చేశారు.మంగళవారం పెద్దకడబూరు మండలంలోని బసలదొడ్డిలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు ఈరన్న, చిన్నతుంబళంలో టీడీపీ టౌన్ అధ్యక్షులు వీరేష్ గౌడ్, చిన్నకడబూరులో టీడీపీ నేతలు దశరథ రాముడు, గోనుమాను నరసన్న,కలుగొట్ల లక్ష్మన్న,కంబదహాళ్ లో టీడీపీ టౌన్ అధ్యక్షులు మునెప్ప, నాయకులు నరసింహారెడ్డి, రాగిమాన్ దొడ్డిలో టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, పెద్దకడబూరులోని ఎస్సీ కాలనీలో టీడీపీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, బీసీ సెల్ నాయకులు తలారి అంజి,మొట్రు ఈరన్న, హనుమాపురంలో బీపీ ఈరన్న,రంగన్న,జాలవాడిలో టీడీపీ టౌన్ అధ్యక్షులు ముక్కన్న సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేనివిధంగా ఒక్క ఏపీలో మాత్రమే ప్రతి నెల ఒకటో తారీఖున క్రమం తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టిస్తున్నారని తెలిపారు. అవ్వాతాతలకు సీఎం చంద్రబాబు ప్రతి ఇంట్లో పెద్ద కొడుకుగా నిలిచి పోయారని గుర్తు చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినా అవ్వాతాతలకు మాత్రం పింఛన్లను సీఎం చంద్రబాబు క్రమం తప్పకుండా అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్నకడబూరు గౌళ్ళ నల్లారెడ్డి, కోడిగుడ్ల లక్ష్మన్న,కంపాటి లక్షన్న, బోజరాజు, నాగిరెడ్డి,మురువణి గ్రామ నాయకులు సత్యన్న, ఎంపీటీసీ జనార్దన్,దుమ్ముల శివ,సొంటెన్న, తదితరులు పాల్గొన్నారు...



# గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 1:( టుడే పల్లె సాక్షి)** మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఉగాది పండుగ అనంతరం గ్రామదేవతలైన పెద్దమ్మ, గంగమ్మ, మారెమ్మ, సుంకులమ్మ, చౌడేశ్వరి దేవిలకు పూజలు చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా మంగ ళవారం బోడెమ్మనూరు, సుద్దమల్ల, కాకరవాడ, ఉయ్యాలవాడ, తుడుమల దిన్నె, ఆయా గ్రామాల్లో వెలిసిన అమ్మవార్లకు బోనాలు నైవేద్యంగా సమర్పించి ఏడాది పంటలు బాగా పండి రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన
# పది పరీక్షలు

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 1:( టుడే పల్లె సాక్షి)** స్థానిక మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రాల్లో మార్చి 17న ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం చివరి రోజు సోషల్ పరీక్షతో ముగిశాయి. పరీక్షలు ముగియడంతో వివిధ పాఠశాల నుండి పరీక్షా కేంద్రానికి హాజరైన విద్యార్థులు చివరి రోజు కావడంతో వారి ఆనందాలకు హద్దులు లేవు. ఇక ఎప్పుడెప్పుడు గృహాలకు చేరుకుందామనని సంతోషంతో తోటి విద్యార్థులతో ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరినొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు అన్ని రహదారులలో విద్యార్థులను గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ వారు బస్సులు సరైన సమయానికి నడపకపోవడంతో ఆటోలలోనే కొందరు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి హాజరవుతూ ఉండేవారు. పరీక్షలన్ని ప్రశాంతంగా ముగిసినట్లు చీఫ్ అధికారులు నరసింహుడు,సుధాకర్లు తెలిపారు.



# 5న మండల సర్వసభ్య సమావేశం

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 1:( టుడే పల్లె సాక్షి)**

ఈనెల 5వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన జరిగే సమావేశానికి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. వేసవికాలం కావడంతో ముఖ్యంగా తాగునీటి సమస్యపై సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.

# ఇంటర్ సెకండ్ ఇయర్...
# తరగతులు నిర్వహణ

## కళాశాల ప్రిన్సిపల్-బి.ఉమాదేవి

**బెల్లంకొండ ఏప్రిల్ 1,పల్లె సాక్షి,** ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశానుసారం ఈనెల 1వ.తేదీ నుండి 23వ.తేదీ వరకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నామని బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.ఉమాదేవి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.నిర్వహణ తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు.పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఇంగ్లీష్,గణితం బ్రిడ్జ్ కోర్సులు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



# 85 శాతం పింఛన్ల పంపిణీ

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 1:( టుడే పల్లె సాక్షి)** మండలంలో 85 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసినకు ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు మంగళవారం తెలిపారు. వివిధ రకాల 3,795 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా 3,054 మంది లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును వారి గృహాల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. అత్యవసర పనుల నిమిత్తం అనారోగ్య కారణాలతో ఎవరైనా గృహాల వద్ద లేని పక్షంలో వచ్చే నెల పింఛన్ తో కలిపి అందజేయడం జరుగుతుందన్నారు. 100 శాతం పూర్తి చేయాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు.



# జోరుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 1పల్లె సాక్షి** పట్టణంలోని 32వ వార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పింఛన్లు అందజేశారు. అంతకుముందు వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో టీడీపీ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక మున్సిపల్ కమిషనర్ గంగారెడ్డి ప్రజాప్రతినిధులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు..

**బెల్లంకొండ ఏప్రిల్ 1,పల్లె సాక్షి,** గత నెల 17వ తేదీన ప్రారంభమైన పది పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిశాయి.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది పరీక్షలు నిర్వహించారు.చివరి పరీక్ష అయిన సాంఘిక శాస్త్రం పరీక్ష కు రెగ్యులర్ విద్యార్థులు 247 ఓల్డ్ సప్లమెంటరీ విద్యార్థులు 6గురు రాయాల్సి ఉంది. మొత్తం 253 విద్యార్థులకు గాను 249 మంది విద్యార్థులు పరీక్ష రాయటం జరిగిందని 4 గురు విద్యార్థులు గై హాజరైనట్లు ఎంఈఓ బి.రాజకుమారి తెలిపారు.పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిటెండ్ గా జి.వెంకటేశ్వర్లు డిపార్ట్మెంట్ అధికారిగా ఎస్.జయప్రకాష్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు.అధికారులకు సిబ్బందికి మండల విద్యాశాఖ అధికారి అభినందించారు.పది పరీక్షలు జరిగినంత రోజులు పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై,డి.ప్రవీణ్144 సెక్షన్ అమలు చేశారు.



# విశ్వావసు నామ సంవత్సర..
# పంచాంగాన్ని ఆవిష్కరణ

**ఎమ్మిగనూర్ ఏప్రిల్ 1 పల్లె సాక్షి-** టీవీ5 న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో హిందూ ధర్మం పేరిట రూపొందించిన పంచాంగాన్ని ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఛానల్ యాజమాన్యాన్ని, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గమాట్లాడుతూ టీవీ5 ఆధ్వర్యంలో హిందూ ధర్మం పేరిట విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా ఉన్న టీవీ5 అధినేత బీఆర్ నాయుడు గారికి, ఛానల్ సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు ఏడుకొండల వాడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, సంపూర్ణాయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ఛానల్ సిబ్బంది తదితరులు ఉన్నారు..



## ఎమ్మిగనూరు మండల వైసీపీ పార్టీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా
# తిమ్మాపురం బి. బజారప్ప ఎన్నిక

**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 1, పల్లె సాక్షి** వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎమ్మిగనూరు వైఎస్సార్సీపీ పార్టీ మండల కమిటీ ని కేంద్ర కార్యాలయం నియమించింది. ఇందులో భాగంగా వైఎస్సార్సీపీ పార్టీ మండల కమిటీలో కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా తిమ్మాపురం బి. బజారప్ప ఎన్నికయ్యారు.మండల వైసీపీ పార్టీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా ఎంపిక చేసినందుకు తిమ్మాపురం బి. బజారప్ప హర్షం వ్యక్తం చేస్తూ,వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి,నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జి బుట్టా రేణుకకు, మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల వైసీపీ పార్టీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిమ్మాపురం బి. బజారప్ప మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు మండల వైసీపీ పార్టీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నేను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ అధిష్టానం మేరకు ఎల్లప్పుడూ పార్టీకి సేవలు అందిస్తానని తెలిపారు.మండల వైసీపీ పార్టీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన బి. బజారప్ప కు మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామంలో సైబర్ నేరాలు పట్ల...
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ నిరంజన్ రెడ్డి గ్రామ ప్రజలుకు,యువకులుకు వెల్లడి

**పెద్దకడబూరు,ఏప్రిల్ 01 (టుడేపల్లెసాక్షి ):** సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నిరంజన్ రెడ్డి సూచించారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో సైబర్ మోసాలు,బెట్టింగ్ యాప్ లపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని,లోన్ ఇస్తాం,మీకు లాటరీ తగిలింది అంటూ మొబైల్ కు వచ్చే మెసేజ్ లను నమ్మొద్దని అన్నారు.అలాగే బెట్టింగుల యాప్ లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన జాగ్రత్తలను వివరించారు. ద్విచక్ర వాహనాలపై వెళుతునప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com